క్లుప్తంగా

వర్షపు నీరు రోడ్డుపై నిలవొద్దు



స్వప్నకాలనీలో పనులు చేస్తున్న కార్మికులు

సుల్తానాబాద్: వర్షం నీరు రోడ్లపై నిల్వకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ కార్మికులు చర్యలు చేపట్టాలని కమిషనర్ రమేశ్ సూచించారు. మంగళవారం 12వ వార్డు స్వప్నకాలనీలో రోడ్డుపై ఆగి ఉన్న వర్షం నీటిని కార్మికులు తొలగించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు, సీసాలు వేయొద్దని కోరారు.

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్య విభాగం అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక ప్రశాంత్‌నగర్‌లోని ప్రజా మరుగుదొడ్ల ఆవరణలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పర్యవేక్షించగా.. మధుకర్, శ్రీకాంత్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: ఇంటి పరిసరాల్లో మురుగు నీటిని తొలగించాలని ఎంపీవో అరిఫ్ హుస్సేన్ అన్నారు. మల్యాల గ్రామంలోని బీసీకాలనీలో మురుగు నీరు పేరుకుపోవడంతో మంగళవారం పారిశుధ్య సిబ్బందితో తొలగించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కార్యదర్శి రమాదేవిని ఆదేశించారు.

దరఖాస్తు చేసుకోండి

ఓదెల: పొత్కపల్లి ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు బి.సాంబయ్య తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్, ఆయా కోసం కనీసం ఏడోతరగతి చదివి ఉండాలన్నారు.

మహా ధర్నా విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కమాన్‌పూర్: వచ్చే నెల 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన పీఆర్‌టీయూటీఎస్ మహా ధర్నాను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు గసిగంటి రమేశ్ మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వెంగళం సత్యనారాయణ, మేరుగు రాజమౌళి, నాంపల్లి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల కపట దీక్ష



మాట్లాడుతున్న అన్వర్

కమాన్‌పూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీజేపీ నాయకులు కపట దీక్ష చేపట్టారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.ఎస్.అన్వర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని బీజేపీ నాయకులనడం సరికాదన్నారు. మల్యాల తిరుపతి, రెబల్ రాజ్‌కుమార్, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, ముస్తాక్, గడుప కృష్ణమూర్తి, కిషన్‌రెడ్డి, మల్యాల మహేశ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

సుల్తానాబాద్: అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మానసిక దివ్యాంగుల కేంద్రంలో కందుకూరి పద్మ–ప్రకాశ్‌రావు దంపతుల పెద్ద కుమారుడు సాయి నిఖిల్(యూఎస్ఏ) పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అయిల రమేశ్, ఓదెల శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, బిరుదు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్లు తీర్థాల రాజారాం, నాగపూరి రవిని కుమ్మరి(శాలివాహన) సంఘం అధ్యక్షుడు ఇందుర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయకులు ఇందుర్తి కుమార్, కనకయ్య, రాజమల్లు, పోశాలు, దొమ్మటి రమేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని ఆర్టీసీ డిపో, బస్టాండ్‌లోని కార్మికులు, సిబ్బంది, ప్రయాణికులకు కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్టీసీ డిపోలో సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు.

రైతు కుటుంబానికి అండగా బీమా



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈవో

ఈ ఏడాది వచ్చిన దరఖాస్తులు..
రైతుల సంఖ్య: **1,166**
2018 నుంచి గత సంవత్సరం వరకు
రైతుల సంఖ్య: **94,473**
ప్రస్తుతం మొత్తం
రైతుల సంఖ్య: **95,639**
మరణించిన రైతుల సంఖ్య: **399**
ఎల్ఐసీ నుంచి చెల్లించింది:
రూ.**19.95**కోట్లు

సుల్తానాబాద్: రైతులు అకాల మరణం చెందితే వారి కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేస్తోంది. ఆగస్టు 14, 2018లో పథకాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆర్థికంగా రైతు కుటుంబాలను చేదోడువాదోడుగా ఉండడంతోపాటు జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పొచ్చు. కొత్తగా పట్టాలు పొందిన రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా.. బుధవారం గడువు ముగింపు కావడంతో భారీగా దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

వయసు పెంచితే లాభం

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 61 సంవత్సరాలు కాగా.. రైతులకు మాత్రం 59 ఏళ్లు పెట్టడం సరికాదని వారు వాపోతున్నారు. రైతులు సుమారు 70 ఏళ్ల వరకు వ్యవసాయ పనులు చేస్తుంటారని, ప్రభుత్వం పునరాలోచన చేసి వయసు పెంచి ఆదుకోవాలని కోరుతున్నారు.

అర్హుల వయసు

- ఈ పథకానికి పట్టాదారు పాసు పుస్తకమున్న రైతులు మాత్రమే అర్హులు.
- రైతుల వయసు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలి. ఆధార్ కార్డులో ఉన్న పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారు.
- ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న ఈ పథకానికి అర్హులైన రైతుల పేర్లను నమోదు చేస్తుంది.

ప్రయోజనాలు

- రైతు మరణిస్తే సహజ మరణమైనా లేదా ప్రమాదవశాత్తు మరణమైనా ఆ రైతు కుటుంబానికి ఆర్థిక సాయమందించడానికి ఈ పథకం ఉద్దేశించబడింది.
- రైతు మరణించిన 10 రోజుల్లోపు నామిని బ్యాంకు ఖాతాలో రూ.5లక్షల బీమా పరిహారం జమ చేస్తారు.
- ఈ పథకానికి ప్రీమియం రైతులు చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా తెలంగాణ ప్రభుత్వమే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ)కు చెల్లిస్తుంది.

39 మంది రైతులకు..



జూన్ 2 వరకు వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు రెవెన్యూ కార్యాలయం నుంచి డిజిటల్ సంతకాలు తహసీల్దార్ చేసిన వాటిని ఆన్‌లైన్ ద్వారా సేకరించాం. గ్రామాల్లో ఏఈవోలు రైతులవారీగా నామిని దరఖాస్తులను ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టాదారు పాసు పుస్తకాన్ని జత చేసి అందించారు. వాటిని ఆన్‌లైన్ చేసి జీవిత బీమా కార్యాలయానికి చేరవేస్తాం. ప్రారంభం నుంచి 39 మంది రైతులకు రైతు బీమాను అందించాం. – శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి, పెద్దపల్లి



ముత్తారం: మచ్చుపేటలో ప్రధాన రోడ్డు నుంచి లక్కారం వెళ్లే సీసీ రోడ్డుపై వర్షం నీరు నిలవడంతో చెరువును తలిపిస్తోంది. కొద్దిపాటి వర్షానికి సీసీ రోడ్డు కాస్తా జలమయం కావడంతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం నీరు నిల్వ లేకుండా వెళ్లేట్టు చూడాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

10 నుంచి జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు

గోదావరిఖని: సెప్టెంబర్ 10, 11ల్లో మైన్స్ రెస్క్యూ పోటీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆర్జీ–2 ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో 54వ రెస్క్యూ పోటీలకు సంబంధించిన కీలక సమావేశం నిర్వహించారు. సింగరేణివ్యాప్తంగా జోనల్‌స్థాయి పోటీల్లో 8 జట్లు పాల్గొననున్నాయి. ఆర్జీ–1 ఏరియా నుంచి ఒక జట్టు, ఆర్జీ–2, 3, ఏఎల్పీ నుంచి ఒక జట్టు, శ్రీరాంపూర్ నుంచి ఒకటి, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల నుంచి ఒక జట్టు, భూపాల్‌పల్లి నుంచి ఒక జట్టు, కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు నుంచి ఒక జట్టు చొప్పున మొత్తం 6 జట్లు పాల్గొననున్నాయి. సంస్థ వ్యాప్తంగా ఉన్న మహిళలతో 2 మహిళా రెస్క్యూ జట్లు జోనల్‌స్థాయి పోటీల్లో పాల్గొననున్నాయి. పోటీలు మెయిన్ రెస్క్యూ స్టేషన్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ సూచించారు.

మహాసభలు విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: హెచ్ఎంఎస్ ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని హెచ్ఎంఎస్ జాతీయ నాయకుడు ఎండీ ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ హెచ్ఎంఎస్ యూనియన్ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 30, 31ల్లో నిర్వహించనున్న మహాసభల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



కమాన్‌పూర్‌లో వేడుకలు నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు



యైటింక్లయిన్‌కాలనీ: పాల్గొన్న ఎస్ఓటు జీఎం రాముడు, ఫొటోగ్రాఫర్లు

ఫొటోగ్రఫీ దినోత్సవం

కమాన్‌పూర్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పోగుల విజయ్‌కుమార్, పల్లెర్ల విజయ్, ఇర్ఫాన్, అల్లం సతీశ్, కొండి అనిల్, బర్ల సది, జంగిలి పోశాలు, తోట శ్రీనివాస్, దబ్బెట సంతోష్, వడ్లకొండ తిరుపతి పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: ఫొటోగ్రఫీ అనేది ఒక అద్భుతమైన కళ అని ఆర్జీ–2 ఏరియా ఎస్ఓటు జీఎం రాముడు అన్నారు. రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చంద్రమౌళి, తిరుపతి, కుమార్, పాషా, శంకర్, శ్రీనివాస్, అనిల్, ఓదెలు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూసాల రామకృష్ణ, రవిచంద్ర, రహీమొద్దీన్, మల్లేశం, రమేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచేది.. ఎన్నో తీపి జ్ఞాపకాల గుర్తులను అందించేది ఫొటోగ్రఫీ అని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్ అన్నారు. బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ వర్కర్స్ క్లబ్‌లో ఏఎస్సై మునీరుద్దీన్‌తో కలిసి డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైద్య నరేశ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అల్లం సతీశ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం: రామగుండం, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ, అంతర్గాం ఫొటో, వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, రామగుండం ఎస్సై సంధ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్దపల్లి నవీన్, సుందిళ్ల రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిటౌన్: ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అసోసియేషన్ ఫొటో భవన్‌లో నిర్వహించారు. టీపీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. రెడ్డి భాస్కర్, శనిగరపు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం: ముత్తారంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనుము వీరాస్వామి, వైద్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: పొత్కపల్లి గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ వీరేశం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించగా.. వీరేశం రాజీవ్ యువ వికాసం ఫొటోకు తృతీయ బహుమతి దక్కింది.

సమస్యలు పరిష్కరించాలి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుల సమస్యలను యాజమాన్యం, కాంట్రాక్టర్లు వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్ మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలతో యాజమాన్యం, కాంట్రాక్టర్లు చేసుకున్న ఒప్పందంలోని పలు అంశాలు నేటికీ అమలు కావడం లేదని ఆరోపించారు.

ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

ముత్తారం: ధర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ హైదరాబాద్ ఉస్మానియా యునివర్సిటీలో మంగళవారం జరిగిన 84వ కాన్వొకేషన్‌లో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

కాల్వశ్రీరాంపూర్: కూనారం గ్రామానికి చెందిన నగునూరి రాజేందర్‌ను గౌరవ డాక్టరేట్ వరించింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో రాజేందర్ గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నాడు.

అనుమతి తీసుకోవాలి

గోదావరిఖనిటౌన్: కేబుల్స్, ఇంటర్నెట్ యాజమాన్యాలు కార్పొరేషన్ పరిధిలోని పోల్స్‌కు తక్కువ ఎత్తులో బాక్సులు అస్తవ్యస్తంగా కట్టొద్దని ఎన్పీడీసీఎల్ గోదావరిఖని ఏడీఈ కె.వెంకటేశ్వర్లు అన్నారు. కేబుల్ వేలాడుతూ రథయాత్రలు, శుభకార్యాల ఊరేగింపుల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఎన్పీడీసీఎల్ సంస్థ నుంచి అనుమతి తీసుకొని నెలవారీ చార్జీలు చెల్లించాలని, లేకుంటే కేబుల్స్‌ను సమాచారం లేకుండా తొలగిస్తామని హెచ్చరించారు.

పథకంపై అవగాహన కల్పించాలి

జ్యోతినగర్: జాతీయ కుటుంబ లబ్ధి పథకాన్ని పారిశ్రామిక ప్రాంతంలో అవగాహన, ప్రజల్లో చైతన్యం చేకూర్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అర్హులకు ఈ పథకం కింద సాయమందించేందుకు చర్యలు తీసుకోవాలని రామగుండం తహసీల్దార్ ఈశ్వర్‌కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ మంగళవారం వినతిపత్రం అందించారు.

శ్రీరాజయోగీశ్వర ఆశ్రమ గురువు మృతి

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీమదచలర్షి రాజయోగీశ్వర సంక్షేమాశ్రమ నిజదేశి కేంద్ర ప్రబోధ గురుపీఠం అధ్యక్షుడు శ్రీసత్యానంద కన్నం సత్యనారాయణ గురుజీ స్వర్గస్తులయ్యారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా.. మంగళవారం జూలపల్లిలోని ఆశ్రమానికి తరలించిన భక్తులు ప్రత్యేక పూజలు, భజనలతో నివాళి అర్పించారు. పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయరమణారావు, మాజీ శాసన సభ్యుడు దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సురేశ్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. హుస్సేన్‌మియా వాగు ఒడ్డున రైస్‌మిల్లు వద్ద అంత్యక్రియలు నిర్వహించారు.

ఆయన నేత్రాలు సజీవం

కాల్వశ్రీరాపూర్: మండల కేంద్రానికి చెందిన బైరి శ్రీనివాస్ గుండెపోటుతో మంగళవారం మృతిచెందాడు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి, గోలి శ్రీకాంత్ మృతుడు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎల్‌వీపీ టెక్నీషియన్ సతీశ్ కార్నియాలు సేకరించి ఐబ్యాంకు వారికి అప్పగించారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు

జ్యోతినగర్: రామగుండం మండల పరిధిలోని రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె.ప్రకాశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23లోపు రైతు వేదికలో పనిముట్లు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ధర్మారం: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. గతంలో లబ్ధి పొందని రైతులకు ప్రాధాన్యముంటుందన్నారు.

కమాన్‌పూర్: ప్రభుత్వం సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను సరఫరా చేస్తోందని ఏవో రామకృష్ణ తెలిపారు. రైతు వేదికలో దరఖాస్తు అందజేయాలని సూచించారు.

జూలపల్లి: రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారిణి టి.ప్రత్యూష తెలిపారు. అవసరమున్నవారు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని సూచించారు.

ఓదెల: మండలంలోని రైతులకు వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని ఏవో భాస్కర్ అన్నారు.


రామగిరి: వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. రత్నాపూర్ రైతు వేదికలో మాట్లాడారు. ఈనెల 28 లోగా అర్హతున్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

మంథని: మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంథనిలోని సంఘంలో 900 బస్తాల యూరియా ఉందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు.

మండలంలోని రైతుల అవసరాలకు సరిపడా యూరియా దిగుమతి అయిందని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న తెలిపారు. మంగళవారం మంథనికి 2వేల యూరియా బస్తాలు వచ్చాయని, సహకార సంఘం, ఏఎంసీలో నిల్వ చేసినట్లు చెప్పారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై వేణుగోపాల్

సుల్తానాబాద్: యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీవాణి కళాశాలలో మిషన్ పరివర్తన, బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ కమలాకర్, శ్రీనివాస్, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: యువత డ్రగ్స్‌కు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి అన్నారు. కళాశాలలో మంగళవారం యాంటీ డ్రగ్స్‌పై చైల్డ్‌కేర్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సదయ్య, అధ్యాపకులు మమత, శ్రీనివాస్, నర్సింహరాజు, రాజేందర్ ఉన్నారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక నారాయణ పాఠశాల విద్యార్థులకు మంగళవారం షీటీం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. షీటీం సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ.. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. షీటీం సభ్యులు మౌనిక, సురేశ్, పాఠశాల హెచ్ఎం రజిని, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, డీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



సాక్షి స్పందన

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 17వ డివిజన్ ఏరియా సంతోష్‌నగర్ శివారులో గత నెలలో సీసీ రోడ్డు నిర్మించారు. నిర్మించిన సమయంలో రోడ్డు వెడల్పు కోసం రోడ్డుకిరువైపులా జేసీబీతో మట్టిని తొలగించగా.. గుంతలు ఏర్పడాయి. నెల రోజులైనా గుంతలను పూడ్చకపోవడంతో ఈనెల 17న సాక్షి దిన పత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన రామగుండం మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్ మంగళవారం ట్రాక్టర్ల సహాయంతో గుంతల్లో మట్టిని నింపారు.

విగ్రహ తరలింపులో జాగ్రత్తలు పాటించాలి

పెద్దపల్లిరూరల్: గణేశ్ నవరాత్రుల సందర్భంగా మండపాల నిర్వాహకులు విగ్రహాలను తరలించే సమయంలో జాగ్రత్తలను పాటించాలని ట్రాన్స్‌కో డీఈఈ తిరుపతి అన్నారు. పెద్దపల్లిలోని పలు ప్రాంతాల్లో విగ్రహ తయారీదారులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఏడీఈ రాజ్‌కుమార్, ఏఈ జగదీశ్ తదితరులున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జ్యోతినగర్: శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్టు గేట్ల నుంచి వరద నీరు రావడం, వర్షాల కారణంగా వరద నీరు వస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి 6లక్షల క్యూసెక్కుల నీరు వదిలే అవకాశముందని రామగుండం తహసీల్దార్ ఈశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నదీ పరివాహక ప్రాంతానికి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తాటి, ఈత చెట్ల ధ్వంసంపై విచారణ



పరిశీలిస్తున్న ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి

సుల్తానాబాద్‌రూరల్: నీరుకుల్ల గ్రామంలో తాటి, ఈత వనం తొలగింపుపై గౌడ సంఘం నాయకుల ఫిర్యాదు మేరకు మంగళవారం సుల్తానాబాద్ ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి, సిబ్బంది పరిశీలించారు. మానేరు పరివాహక ప్రాంతంలోని సర్వే నంబర్ 146, 147లోని తాటి, ఈత చెట్లను అనుమతి లేకుండా తొలగించారని, దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. గౌడ సంఘం నాయకులు సంపత్‌గౌడ్, కోటగిరి రమేశ్‌గౌడ్, నారాయణగౌడ్, తిరుపతిగౌడ్, రవిగౌడ్, స్వామి, లక్ష్మీనారాయణ, మల్లేశంగౌడ్ తదితరులున్నారు.



పాలకుర్తి: పత్తి చేనులో నిలిచిన వర్షపు నీరు



మత్తడి దూకుతున్న ధూళికట్ట ఊర చెరువు

జోరు వాన

ఎలిగేడు: ముసురు వాన జిల్లాను వీడడం లేదు. 4 రోజులుగా కురుస్తున్న చిరుజల్లులతో మట్టి రహదారులు చిత్తడిగా మారాయి. చెరువులు, కుంటల్లోకి వరద వచ్చి చేరుతోంది. కొన్నిచోట్ల మత్తళ్లు దూకడంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ధూళికట్టలోని ఊర చెరువు మత్తడి దూకుతోంది. లోలెవల్ బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తోంది. వివిధ గ్రామాల్లోని చెరువులు, కుంటలకు జలకళ వచ్చింది.

గ్రామాల్లో..

పాలకుర్తి: వివిధ గ్రామాల్లో మంగళవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు విధులకు వెళ్లే సమయంలో కురిసిన వర్షంతో ఇబ్బందులు తలెత్తాయి. వరి పొలాలు నీటమునిగాయి. పత్తి చేన్లలో వర్షపు నీరు నిలిచింది. ఈసాలతక్కళ్లపల్లిలో గునిగంటి లింగయ్య ఇంటి పైకప్పు కూలింది. చెరువులు జలకళ సంతరించుకుంటున్నాయి. కన్నాలలో మండల వ్యవసాయాధికారి ప్రమోద్‌కుమార్ పంటలను పరిశీలించారు.



ధర్మారం: డ్రైనేజీ లేక వీధిలో నిలిచిన వర్షపు నీరు

ఇళ్లలోకి వరద నీరు

ధర్మారం: భారీ వర్షంతో దాసరికాలనీ, కొత్తూరు ఎస్సీకాలనీ తదితర ప్రాంతాల్లో వరద నివాసాలను ముంచెత్తింది. వీధుల్లోకి వరద రావడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీలు లేకపోవడమే కారణమని ఆరోపించారు.

గుంతలమయమవుతున్న రైల్వే వంతెన



రామగుండం: పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రధాన రహదారిలో ఉన్న వంతెనపై అధిక చోట్ల గతుకులు, గుంతలమయం కావడంతో వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలుస్తోంది. ఇరువైపులా వాహనాలు రాకపోకలు సాగించే క్రమంలో వరద నీరు వాహనాలపై పడుతోంది. వంతెనపై మధ్య భాగంలో అత్యధికంగా వర్షం నీరు నిలిచి ఉండడంతో ఎదురుగా కార్లు, భారీ వాహనాలు వచ్చే క్రమంలో ద్విచక్ర వాహనదారులు దూరంగా నిలిపి తర్వాత వెళ్తున్నారు. రాకపోకలు సాగించే క్రమంలో ద్విచక్ర వాహనదారులపై నీరు పడుతుండడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.